VISALAANDHRA Phone 6376 ★ ★ ★ Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 176] విజయవాడ 6—10—1967 శుక్రవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషను రేటు అక్టోబరు నెలలో మాత్రమే

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 40-00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21-00	...	రు. 23-00
3 నెలలకు	రు. 11-00	...	రు. 12-00



బెంగాల్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల కుట్రల వైఫల్యం

కమ్యూనిస్టేతర మంత్రివర్గానికి నాయకత్వం వహించేదిలేదని శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రకటన

కాంగ్రెస్, బడా బూర్జువా వర్గాల దుష్ట యత్నాలను కనిపెట్టి ఉండాలని కమ్యూనిస్టు నాయకుల హెచ్చరిక

['విశాలాంధ్ర' విలేకరి]

కలకత్తా, అక్టోబరు 5

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసేతర ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని కూల ద్రోయాలని ప్రతిప వర్గాలు జరిపిన కుట్రను చైతన్యవంతులైన బెంగాల్ ప్రజలు భగ్నంచేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోవడంలేదనీ, కాంగ్రెస్ మద్దతుతో ఏర్పాటయ్యే కమ్యూనిస్టేతర ప్రభుత్వానికి నాయకత్వం వహించబోననీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ప్రకటించారు.

కాంగ్రెస్ నాయకత్వం, బడాబూర్జువావర్గం కలిసి జరిపిన ఈ కుట్రలపై పల్యం బెంగాల్ ప్రజలకువిజయమనీ, ఈవిజయాన్ని అప్రమత్తులై ఇకముందుకూడా కాపాడుకోవాలని కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు ప్రకటించారు.

పశ్చిమబెంగాల్ ప్రజలు తమఐక్య సంఘటన ప్రభుత్వంమీద కేంద్రమూ ప్రతిప వర్గాలూ కలసి జరిపిన కుట్రను తిరగ్గొట్టారు. తాను ముఖ్యమంత్రి పదవిని కొనసాగిస్తానని, కాంగ్రెస్ మద్దతుతో ఏర్పాటయ్యే ప్రభుత్వానికి నాయకత్వం వహించబోవడం లేదని శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రకటించారు.

నిన్న ఐక్యసంఘటనలోని వివిధ పక్షాల మంత్రులు సమావేశమై, ఎలాంటి అరమరికలూ లేకుండా, సౌహార్దపూర్వకంగా చర్చలు జరుపుకున్నారు. ఎప్పటి కప్పుడు ఇలాంటి చర్చలద్వారానే, తమ మధ్య యేర్పడే అభిప్రాయ భేదాలనుపరిష్కరించుకుంటూ వుండాలని, రాష్ట్ర ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కొనసాగించాలనీ వారు నిర్ణయించారు.

ఈరోజు తిరిగి మంత్రివర్గ సమావేశం వుంటుంది. రాష్ట్రంలో యీ వారం జరిగిన పరిణామాలను పరిశీలించి ఒక అధికార ప్రకటన విడుదల చేస్తారు.

7 వ తేదీన కలకత్తాలో ఐక్యసంఘటన పక్షాన ఒక పెద్ద బహిరంగసభ జరుపుతారు.

2, 3 తేదీలలో ప్రభుత్వ అనుకూల, ప్రత్యర్థివర్గాలలోఉద్వృతంగా సాగి వచ్చిన తోటి రాజకీయ కార్యకలాపాలతో కలకత్తా నగరం అట్టుడికి పోయింది.

కాంగ్రెస్ నాయకుల భంగపాటు

ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ రాజీనామా చేయకపోవడంతో గత నాలుగైదు రోజులుగా ఎంతో అర్భాటంచేసి, కాలు నిలవకుండా తిరిగిన కాంగ్రెస్ నాయకత్వానికీ, వారి ఏజంటుకు తీవ్ర అశాభంగం కలిగింది.

రెండవ తేదీనుంచే స్వపక్షానికి ద్రోహం చేసి, కాంగ్రెస్‌తో చేతులు కలిసిన హుమాయూన్ కబీర్ మరో అడ్డు తోవ వెతకడం ఆరంభించారు. స్వీయ శిష్యులాంటి తన భారతీయ క్రాంతిదళను కాంగ్రెస్‌తో ముడివేసేనిమిత్తం ప్రభుత్వం యేర్పాటుచేయాలని, కొత్త ఎత్తుకు పారంభించారు. అది యింతవరకు ఒక కొలిక్కి రాలేదు.

కేంద్రం ఉబలాటం

అతి స్వల్ప వ్యవధి నోటీసుతోనే నిన్న కలకత్తాలో ఒక పెద్దబహిరంగసభ జరిగింది. ఈ సభలో కమ్యూనిస్టునాయకులు శ్రీయుతులు భూపేష్‌గుప్తా, భవానీసేన్ గత రెండు మూడు రోజులుగా తెలుపుతున్న ఐక్యసంఘటన ప్రభుత్వం మీద జరిగిన హుతుకప్రయత్నాలన్నింటినీఖండిస్తూతంచేశారు.

సైనిక బందోబస్తు

ఈ కుట్ర వెనుక కేంద్ర కాంగ్రెస్ నాయకత్వమూ, కేంద్ర ప్రభుత్వమూ బాహాటంగా పనిచేశాయి.

కేంద్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త కోసం అంటూ సైన్యాన్ని హెచ్చరికలో పెట్టింది. పొరుగు రాష్ట్రాలనుంచి హుటాహుటిని తరలివచ్చేందుకు సాయుధ పోలీసులకు కూడా ఉత్తరువు లిచ్చింది.

మాజీ హోంమంత్రి నందా వచ్చి ప్రాథమిక ఏర్పాట్లన్నీ చేసి వెళ్లారు. మిగతా పనికి ప్రస్తుత హోంమంత్రి బాధ్యత వచ్చుకున్నారు అని కమ్యూనిస్టు నాయకులు చెప్పారు. ప్రజలను నిర్వీర్యంచేసి వారి ప్రయోజనాలను ధ్వంసం చేయజూచే యిలాంటి కుట్రలను భంగపాటు తప్పదనీ అదే జరిగిందనీ వారన్నారు.

నిప్పుతో చెలగాటం

ఎన్నికల్లో ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించి, హుమాయూన్ కబీర్ నిప్పుతో చెలగాటమాడుతున్నారు. ప్రజా ద్రోహం చేస్తున్నారు అని శ్రీ జ్యోతిబసు హెచ్చరించారు. ఐక్యసంఘటన ఎత్తుగడలను సరైనవిధంగా అవగాహన చేసుకోవడంలోనూ, ఆచరణ పర్యవేక్షణలోనూ మార్క్సిస్టుపార్టీ నాయకత్వం విఫలమవుతున్నదని ఆయన విమర్శించారు.

ఐక్యత ఆవశ్యకత

రాష్ట్ర యింటెలిజెన్స్‌శాఖ మంత్రి శ్రీ విశ్వనాథ ముఖర్జీమాట్లాడుతూ ఐక్యసంఘటన అనే సూత్రీకరణలో ఐక్యత, అభివృద్ధి అనే రెండు అంశాలు యిమిడివున్నవని విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. అభ్యుదయశక్తుల ఐక్యతలేనిదే అభివృద్ధి సాధ్యం కాదు; ప్రజాసమస్యల పరిష్కారంలో అభివృద్ధి సాధించబడకపోతే ఐక్యత నిలవదు అని ఆయన అన్నారు

ప్రజల జాగరూకత

ఐక్యసంఘటన ప్రభుత్వంపై ప్రతీప వర్గాల యీకుట్ర పల్యం ప్రజల విజయం. ప్రజలు జాగరూకతతో తమ యీ విజయాన్ని

(మిగతా 2 వ పేజీలో)

యస్. యస్. పి. డిమాండ్‌కు చరణ్ సింగ్ తిరస్కృతి

భూమిశిస్తురద్దు సమస్యపై

ఆల్మోరా, అక్టోబరు 4

ఈ ఖరీఫా కాలం నుండి 6½ ఎకరాలుగల భూకమతాలపై 50 శాతం భూమిశిస్తు రద్దు చేయాలన్న యస్. యస్. పి డిమాండ్ అంగీకరించడానికి సాధ్యం కాదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

చరణ్ సింగ్ నేడిక్కడ పత్రికల వారితో సంభాషిస్తూ వచ్చే ఖరీఫ్ కాలంనుండి ఈ పన్నును రద్దు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని అయితే యస్ యస్. పి. ఈ ఖరీఫా ఎంతనుండే రద్దు చేయాలని పట్టుబట్టిందనీ, పరిపాలనా వ్యవహారాలలో వున్న క్లిష్ట పరిస్థితుల మూలంగా యిది అవరణయోగ్యంకాదని ఆయన అన్నారు.

మంత్రివర్గంనుండి యస్.యస్.పి. ఉపసంహరించుకొంటే యేమవుతుందని విలేకరులు ప్రశ్నించగా రాష్ట్ర ప్రభుత్వం అధ్వాన్నం యేలా వుంటుందో అది జరగక తప్పదుగదా అని అన్నారు.

నిపుణుల చర్చలకు ఆంధ్ర గైరుహాజరు

కృష్ణా, గోదావరి జలాల వివాదంపై

న్యూఢిల్లీ అక్టోబరు 4

కృష్ణా గోదావరి నదీ జలాల వివాదం గురించి ఇక్కడ జరుగుతున్న నిపుణుల చర్చలలో ఆంధ్రప్రదేశ్ పాల్గొనలేదు. ఆగస్టు 18న మొదటి తరహా చర్చలు ముగిసిన తరువాత తిరిగి ఈరోజు ఈచర్చలు ప్రారంభమైనాయి.

మణిపూర్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వం

అక్టోబరు 11 న ఐక్యసంఘటన ప్రభుత్వ ఆవిష్కరణ

ఇంఫాల్, అక్టోబరు 4

మణిపూర్ రాష్ట్రంలో కాంగ్రెసు పాలన పీడ విరగడైంది. మణిపూర్‌లో నేడు కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా చేసింది. అక్కడ అక్టోబరు 11 న ఐక్యసంఘటన మంత్రివర్గం పదవీ స్వీకారం చేస్తుంది.

మణిపూర్‌లో గడిచిన మాసాల క్రితం ఏర్పడిన శ్రీ కోయిరెంగ్ సింగ్ మంత్రివర్గం యిచ్చిన రాజీనామాను చీఫ్ కమిషనర్ శ్రీ బాలేశ్వర్ ప్రసాద్ ఆమోదించి, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఐక్య సంఘటన నాయకులు శ్రీ సలాం తోంబీ సింగ్‌కు ఆహ్వానం పంపారు

కాంగ్రెసు ముఖ్యమంత్రి శ్రీ కోయిరెంగ్ సింగ్ నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు తన రాజీనామా పత్రాన్ని చీఫ్ కమిషనర్‌కు సమర్పించారు.

మణిపూర్‌లో కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎలాగైనా కాపాడాలన్న దృష్టితో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మణియమ్ జరిపిన ప్రయత్నాలు విఫలమైపోయాయి.

ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పడేదాకా పరిపాలనా బాధ్యతలను చీఫ్ కమిషనర్ నిర్వహిస్తుంటారు.

ఐక్య సంఘటన నాయకులు, మణిపూర్ శాసనసభ స్పీకరు, శ్రీ తౌంబిసింగ్ నేటి సాయంత్రం చీఫ్ కమిషనర్‌ను కలుసుకొని ఐక్య సంఘటన తరఫున కొత్త ముఖ్యమంత్రి పేరును లేఖ తెలియజేస్తానని చెప్పారు.

ఐక్య సంఘటన శాసన సభాపక్షం నేటి రాత్రి సమావేశమై, శ్రీ లాంగ్‌డాం శాన్‌బా సింగ్‌ను కొత్త ముఖ్యమంత్రిగా నిర్ణయించింది.

ఐక్య సంఘటన నాయకులు శ్రీ సలాం తోంబీసింగ్, ఉప నాయకులు శ్రీ అనిల్ సింగ్, ఐక్య సంఘటన శాసన సభా పక్ష కార్యదర్శి యమ్.నామ్, యామ్‌నా సింగ్ లేఖ ఉదయం చీఫ్ కమిషనర్‌ను కలుసుకొని, ఈ విషయం తెలియజేస్తారు.

అక్టోబరు 6 వ తేదీన చీఫ్ కమిషనర్, కొత్త ముఖ్యమంత్రితో కలసి ఢిల్లీ వెడతారు. అక్టోబరు 9 న ఇక్కడకు తిరిగి వస్తారు. అక్టోబరు 11 న కొత్తమంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేస్తుంది.

ఇలా ఇలావుండగా లేఖ ప్రారంభం కావలసిన శాసనసభ సమావేశాన్ని అక్టోబరు 16 కు వాయిదా వేశారు.

గత ఎన్నికలలో మణిపూర్ శాసనసభలో కాంగ్రెసుకు 16 స్థానాలు లభించాయి. కాని, అటు తరువాత 8 గురు ఇండిపెండెంటులు కాంగ్రెసు తరఫున చేరుకొన్నారు. ఇద్దరు నామినేటెడ్ సభ్యులతోనూ, కాంగ్రెసు శాసనసభాపక్షం బలం 25 కి పెంచుకున్నది.

కాని శాసనసభ స్పీకరు, డిప్యూటీస్పీకరు చరోక 3 మంది కాంగ్రెస్‌సభ్యులు కాంగ్రెస్ నుంచి నిష్క్రమించి ఐక్య సంఘటనలో చేరడంతో 32 మంది సభ్యులుగల శాసన సభలో కాంగ్రెసు బలం 16 కి పడిపోయింది.

లోహియా పరిస్థితి తిరిగి ఆందోళనకరం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

ప్రొస్టరేట్‌గ్లాండ్ ఆపరేషన్ చేయించుకున్న డాక్టర్ రామమనోహర్ లోహియా ఆరోగ్య పరిస్థితి ఈ రోజు తెల్లవారుజామున తిరిగి ఆందోళనకరంగా పరిణమించింది.

లోహియా శ్వాస క్రమబద్ధంగా అవటం లేదని ఆయనను పరీక్షించిన వైద్యులు ప్రకటించారు.

బొంబాయినుండి కొంతమంది ప్రత్యేక వైద్య నిపుణులు ఆయనను చూడటానికి ఢిల్లీ వచ్చారు.

పి.సి. ఘోష్, కబీర్ ల కుట్ర

బెంగాల్ ప్రజలు పమ్ము చేయగలరని యస్.యస్.పి. ప్రకటన

కలకత్తా, అక్టోబరు 4

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాలన్న ప్రయత్నాలు పమ్ము అయ్యాయి. కాంగ్రెస్‌తో మిలాఖత్ అయ్యిన మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అనుకొంటున్న ఐక్య సంఘటనలోని కొందరు వ్యక్తులు చేసే రహస్య విషపూరితమైన ప్రయత్నాలుసాగుతున్నా మంత్రివర్గం మనుగడ కొనసాగగలదు" అని బెంగాల్ సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నరేన్ దాస్ ఇక్కడ ఒక ప్రకటన యిస్తూ తెలిపారు

కాంగ్రెస్‌తో కలిసి కబీర్, పి. సి ఘోష్‌డామిశ్రమ ప్రభుత్వ స్థానానికి ప్రయత్నించుతున్న వార్తలు వెలలో తీవ్ర ఆందోళన కలిగించినవని అన్నారు.

ఆయన తన ప్రకటనలో యింకా ఇలా అన్నారు.

"కామే ప్రజానాయకులం అని అనుకొంటున్న ఈ మహాశయులు ప్రజాజీవితంలో వున్న కొన్ని క్రమశిక్షణా నిబంధనలను, ప్రజాతంత్ర సూత్రాలను పాటించవలసి వుంది. కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువలో ఎన్నికయిన వీరు యిలా చెయ్యడం ప్రజలకు ద్రోహం చేసినట్లే అవుతుంది. తన సహచరులు వెనుకచేరి ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రపన్నే ముందు డా॥ ఘోష్‌రాజీనామా చేసి వుండవలసింది. డా. ఘోష్, శ్రీ కబీర్ యింకా అలాంటి ఐక్య సంఘటన శాసన సభ్యులు తిరిగి ఎన్నికలలో నిలబడితే వారి పని యేమిటో తేలిపోతుంది. వారి నిజాయితీ బుజువవుతుంది. అలా గనక చేయకపోతే వారి లో యింతవరకు యెరుగనివారి ద్రోహాన్ని వీర బెంగాల్ ప్రజలు క్షమించరు.

ఒకే మందుతో క్షయ, కుష్ఠు నిర్మూలన

ఫ్రెంచి డాక్టర్ల ప్రతిభ

అప్పుటర్‌డమ్, అక్టోబరు 4

ఇద్దరు ఫ్రెంచి డాక్టర్లు క్షయ, కుష్ఠు వ్యాధుల నివారణకు పనికివచ్చే ఒక మందును తయారు చేశారని ఇక్కడ జరుగుతున్న క్షయనిర్మూలన అంతర్జాతీయ మహాసభలో బ్రిటిష్ డాక్టరు జాన్ బగ్‌నల్ ప్రకటించారు.

ఫ్రెంచిడాక్టర్ల కాలోమెటీ, గుయెరన్ లిద్దరు తయారు చేసిన కొత్త రకం బి. సి. జి. టీకాల మందు క్షయ కుష్ఠు వ్యాధుల నివారణకు శక్తివంతంగా పనిచేస్తున్నదని. అది వాడిన కేసులలో 80 శాతం సఫలమైనదని అయన వివరించారు

మధ్యప్రదేశ్‌లో 26 మంది శాసనసభ్యులచే కాంగ్రెస్‌కు సలాం?

రత్లామ్ (మధ్యప్రదేశ్), అక్టోబరు 4

మధ్యప్రదేశ్ రాష్ట్ర ఐక్యసంఘటన ప్రభుత్వంలో 26 గురు కాంగ్రెసు శాసన సభ్యులు చేరనుండటంతో ఐక్యసంఘటన ప్రభుత్వం మరింత బలపడుతుందని రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎస్. సి. శ్రీవాస్తవ ఈ రోజు ఇక్కడ పత్రికల వారితో అన్నారు.

3 గురు శాసనసభ్యులు ఐక్య సంఘటనకు దండి విడవడి, కాంగ్రెస్‌లో ప్రవేశించారని మరి 13 గురు ప్రవేశించనున్నారని, గత వారంలో రీవాలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎస్. తివారీ ప్రకటన మీద వ్యాఖ్యానిస్తూ శ్రీ శ్రీవాస్తవ 'ఇదంతా బూటకం' అనీ, విజానికి 26 గురు కాంగ్రెస్ వారే ఐక్య సంఘటనలో చేరనున్నారనీ, అన్నారు. శాసనసభ మొత్తం 296 సభ్యులలో ప్రస్తుతం ఐక్య సంఘటన వెనుక 163 మంది శాసన సభ్యులు వున్నారు.

వాణిజ్య రంగంలో బడుగుదేశాల ఇక్కట్లు

ఐ. రా. స. ఆర్థిక వ్యవహారాల కమిటీలో భారత ప్రతినిధి వివరణ

న్యూయార్క్, అక్టోబరు 5

సంపన్న దేశాలలో తమ సరుకుల్ని అమ్ముకోవటానికి బడుగుదేశాలకు అవకాశాలు యివ్వాలని మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ యస్ యన్. వాంకెడే ఈరోజు ఐరాస ఆర్థిక వ్యవహారాల కమిటీలో మాట్లాడుతూ అభ్యర్థించారు.

బడుగు దేశాల అర్థికాభివృద్ధి రేటు తక్కువగా వుండటానికి కారణం ఆ దేశం ఆర్థిక వనరుల అభివృద్ధికి సంపన్న దేశాలనుంచి తగినంత సాయం లభించక పోవటమేనని అన్నాడు.

బడుగుదేశాల అభివృద్ధి గమనంతక్షువగా వుంటున్నదని, ఉథాంట్ చెప్పిన విషయాన్ని భారత ప్రతినిధి పేర్కొని, ఈ వేగాన్ని పెంచడానికి గట్టి ప్రయత్నం అంతర్జాతీయ స్థాయిలో జరగాలని కోరాడు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలకు సంపన్నదేశాలు ఉదారంగా నిధులు యివ్వాలని కోరారు.

బడుగుదేశాలకు ఇతోధికంగా ఉదారంగా ఆర్థిక సహాయం చేయ్యాలని గతంలో ఐ. రా. స జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిన, ఆ తీర్మానం అమలు జరుపుకున్న తీరు అసంతృప్తికరంగా వుందని చెప్పాడు.

అంతర్జాతీయ అభివృద్ధి నిధుల నుండి సహాయం అందించే విషయంలో ఇటీవల రియోడిజనీరోలో జరిగిన ప్రపంచ బ్యాంక్ సమావేశం నిర్దిష్ట నిర్ణయాలు చేయకపోవటంపట్ల భారత ప్రతినిధి విచారం వ్యక్తం చేశారు.

బడుగుదేశాలు తమ ఉత్పత్తుల్ని అమ్ముకోవటంలోఎదుర్కొంటున్న ఇక్కట్లగురించి పేర్కొని అంతర్జాతీయ వాణిజ్య రంగంలో బడుగు దేశాలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన ఈ సమస్య అనివార్యంగా మిగిలిపోతున్నదని చెప్పాడు. ఈ సమస్యను 1967 సంవత్సరాంతంలోగా పరిష్కరించాలని కోరాడు.

తాజా వార్త

విజయవాడ, అక్టోబరు 5

విద్యార్థుల సమ్మె సందర్భంగా నేటి ఉదయం ఇక్కడి అరెస్టు చేసిన విద్యార్థి కార్యకర్తలను నేటి సాయంత్రం విడుదల చేశారు. (ఎ.పి.)

హనోయ్‌పై దాడులకు మరో నాటో దేశ ప్రతినిధి నిరసన

న్యూయార్క్, అక్టోబరు 4

బాంబుదాడుల్ని ఆపితే హనోయ్ ఏమి చేస్తుందనే మీ హామీనను కట్టిపెట్టి ఉత్తర వియత్నాంపై దాడులను అమెరికా వ్యక్తిస్తి చెప్పాలని, నార్వే విదేశాంగ మంత్రి ఈరోజు ఐ. రా. స. జనరల్ అసెంబ్లీలోమాట్లాడుతూ డిమాండ్ చేశారు.

సంప్రదింపులు ప్రారంభం కావటానికి ముందు విమానదాడులకు స్వస్తి జరగాలని స్పష్టం చేశారు.

దక్ ప్రతినిధి తర్వాత వియత్నాంపై అమెరికా విమానదాడుల్ని వ్యతిరేకించిన నాటోహాటిని దేశాలలో నార్వే రెండవది.

దాడుల్ని ఆపితే శాంతి సంధానలకు సిద్ధమేనని హనోయ్ చెప్పితే మంచిదే, దానివల్ల పరిస్థితి స్పష్టం అవుతుంది. కాని హనోయ్ వైఖరి ఏదయినా అమెరికా దాడుల్ని ఆపటం అవసరం అని నార్వే ప్రతినిధి అన్నారు. వివాద పరిష్కారానికి ఆ పద్ధతి తోడ్పడగలదని చెప్పాడు.

పశ్చిమాసియా సమస్య గురించి ప్రస్తావించి, సమస్యా పరిష్కారానికి మూడోపార్టీ చేసే యత్నాలపట్ల ఇజ్రాయిల్ విముఖత చూపటం విచారకరమని అన్నాడు.

బలప్రయోగం ద్వారా సాధించడం ప్రయోజనాలను పీడకం అనుభవించడానికి వీలు లేదని అన్నాడు.

మనవి

గతరాత్రి (4.10.67) మా రోటరీ యంత్రంలో వచ్చిన చిక్కులవల్ల విశాలాంధ్ర రెండవ ఎడిషన్ పత్రికలను అచ్చు వేయలేకపోయాం. ఉదయం (మూడవ ఎడిషన్) పత్రికలనే అన్ని ప్రాంతాలకు పంపించవలసి వచ్చింది. ఏజంట్లకు, పాఠకులకు ఇందువలన కల్గిన అసౌకర్యానికి చింతిస్తున్నాం.

ఇట్లు.

— జనరల్ మేనేజరు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి

సోవియట్ నాయకులతో హుస్సేన్ చర్చలు

మాస్కో, అక్టోబరు 4

ఇజ్రాయిల్ దురాక్రమణ తరువాతవచ్చిన పరిణామాలనుండి విముక్తి మార్గాలను గురించి జోర్డాన్ రాజు హుస్సేన్ ఈరోజు సోవియట్ ప్రధానికోసిగిన్‌తోనూ అధ్యక్షుడు పోడ్గార్నీతోనూ క్రెమ్లిన్‌లో చర్చలుజరిపారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

సంభాషణలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయని 'టాస్' తెలుపుతోంది. పోడ్గార్నీతో పాటు చర్చలలో ఉపముఖ్య మంత్రి డిమిట్రిపాల్యూనిస్కీ, విదేశాంగ మంత్రి గ్రోమికో, రక్షణ మంత్రి మార్షల్ గ్రెచ్‌కో విదేశ వాణిజ్యమంత్రి నికోలై సతోలిషిన్ పాల్గొన్నారు.

ఈజిప్టు మాజీ గూఢచార శాఖ అధిపతి అరెస్టు

మార్షల్ అబ్దుల్ హకీమ్ ఆత్మహత్య సందర్భంలో

కైరో, అక్టోబరు 5

ఫీల్డు మార్షల్ అబ్దుల్ హకీమ్ ఆమర్ ఆత్మహత్య సందర్భంగా ఈజిప్టు మాజీ గూఢచార శాఖ ఆధిపతి సాలెనాజర్‌ను ప్రభుత్వం అరెస్టు చేసిందని అల్ అహ్రాం పత్రిక ఈరోజు ప్రకటించింది.

మార్షల్ ఆమీర్ కైరో అస్పతిలోవిషం మింగి చనిపోయాడు.

మాజీ గూఢచార శాఖ అధిపతి అయిన సాలె, ఫీల్డు మార్షల్‌కు విషగుళికలు అందేట్లు ఏర్పాటు చేశాడు.

జంటనగరాలలో పంచదార కొరత

హైదరాబాద్, అక్టోబరు 5

జంటనగరాలలో రేషన్ దుకాణాలలో పంచదార దొరకటంలేదు. కార్డులున్న ప్రజలు, యితరులు ఒక వారంగా పంచదార లేక నానాఅవస్థలు పడుతున్నారు.

రేషన్ దుకాణాలవద్ద బోర్డులు మాత్రం వ్రేలాడుతున్నాయి. దసరా పండుగ దగ్గర పడుతున్నకొద్దీ పంచదార మృగ్యం అవుతున్నది.

ప్రభుత్వం తలపెట్టిన నూతన విధానం పలితంగా పంచదార యెక్కడికక్కడ నిల్వ చేస్తున్నట్లు వినికిడి.

దసరా, దీపం 2 పండుగలకు అడపంగా పంచదార పరపాలాచేస్తామని ప్రభుత్వం గతమాసం అధికార ప్రకటన యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

విజయవాడలో విద్యార్థి నాయకుల అరెస్టు

గుంటూరు, విజయవాడ, చీరాల, ఏలూరు భీమవరం కళాశాలల విద్యార్థుల సమ్మె

విజయవాడ, అక్టోబరు 5

గుంటూరు ప్రభుత్వ స్త్రీల కళాశాల విద్యార్థినులు, ఏలూరు భీమవరం కళాశాలల, తదితర కళాశాలల విద్యార్థులు మాడిఫైడ్ రెగ్యులేషన్స్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నేడు నిరవధిక సమ్మెను ప్రారంభించారు విజయవాడ ప్రభుత్వ కళాశాల, చీరాల కళాశాలవిద్యార్థులు నిన్న సమ్మె ప్రారంభించారు. విజయవాడలో నేడు 15 మంది విద్యార్థి కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు

విద్యార్థి కార్యాచరణ సంఘం పిలుపు ననుసరించి నేటి నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థులు సమ్మెను ప్రారంభించినట్లు వార్తలు అందుతున్నాయి

విజయవాడ ప్రభుత్వకళాశాల విద్యార్థుల సమ్మె నేడుకూడ జయప్రదంగా సాగింది. కాకరపర్తి భావన్నారాయణ కళాశాలకు సమ్మె కారణంగా శెలవులు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

మేరీస్టెల్లాకళాశాల విద్యార్థినులు శెలవుల్లో ఉన్నారు.

పోలీసులస్వైర విహారం

నేటి ఉదయాన 15 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో విద్యార్థి నాయకులు శ్రీయుతులు కొలి నాగేశ్వరరావు, సి. హెచ్. మధు, ఆర్. వి. వి, ఆర్. కృష్ణారావు, నారాయణ రెడ్డి ఉన్నారు.

యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలవద్ద 30 మంది పోలీసులు, 5 గురు సబ్‌ఇన్స్పెక్టరులు ఉండి కళాశాల ప్రాంతంలో ఒక్క విద్యార్థినికూడ కనిపించనీయలేదు. ఆ ప్రాంతంలో ఉండేటట్లయితే లారీలలో చితక బాదుతామని విద్యార్థులను బెదరకొడుతున్నారు.

పోలీసు అధికార్లు కళాశాల ముఖద్వారం వద్దనిలబడి 'మీరు కళాశాలలోనికి వెళ్ళండి లేదా లాఠీఛార్జీకి సిద్ధంకండి' అని విద్యార్థులను బెదరగొట్టి లోపలికి పంపించడానికి ప్రయత్నించారు. కళాశాలకు పర్లాంగు ప్రాంతంలో ఉన్న విద్యార్థులను కూడ బెదర కొడుతున్నారు. పోలీసులు ప్రశాంతంగా సాగుతున్న సమ్మెను భగ్నం చేయాలనే తలంపుతో కవ్వింపు పోరణి అవలంబిస్తున్నారు.

144 వ సెక్షన్ అమలుచేయకపోయినప్పటికీ, ఆచరణలో 144 వ సెక్షన్ నిషేధాజ్ఞలను అమలు జరుపుతున్నారు. ఈ రకంగా పోలీసులు, పోలీసు అధికార్లు తమ యిష్టం వచ్చినరీతిన ప్రవర్తిస్తున్నందుకు విద్యార్థులు తమ తీవ్రవిరసనను వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల కవ్వింపు వర్తనలను అనుసరిస్తున్నప్పటికీ, విద్యార్థులు ప్రశాంతంగా తమ సమ్మెను నిరవధికంగా సాగించాలనే పట్టుదలతో ఉన్నారు.

మార్క్సిస్టు విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్త శ్రీ ఎస్. మల్లికార్జునరావును లోగడ అతనిపై వేరే కేసు ఉన్నందున నిన్న అరెస్టు చేశారని తెలియవచ్చింది.

గుంటూరు స్త్రీల కళాశాల విద్యార్థుల సమ్మె

మాడిఫైడ్ రెగ్యులేషన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుంటూరులోని ప్రభుత్వ స్త్రీల కళాశాలలోని విద్యార్థినులు సమ్మె చేశారు. సమ్మె మూడో రోజుకు చేరుకుంటోంది. ఈ రోజు ఉదయం ప్రదర్శనగా వెళ్లి కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. ఆ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు 'మీరు కళాశాలలోనికి వెళ్ళండి' అని పోలీసులు అనగా 'మీరు మా కళాశాలలోనికి వెళ్ళండి' అని విద్యార్థినులు అన్నారు. ఈ సమ్మెకు ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థుల సంఘం పిలుపునందుకుని సమ్మెను ప్రారంభించారు.

(మిగతా 2 వ పేజీలో)

ఒకేరోజున 8 శత్రు విమానాల కూల్చివేత

ఉత్తర వియత్నాం భూభాగంపై

హనోయ్, అక్టోబరు 4

ఉత్తర వియత్నాం మీద ఈ రోజు దాడికి వచ్చిన 8 అమెరికా విమానాలు కూల్చి వేయబడ్డాయని అధికారయుతంగా ప్రకటించబడింది.

దీనిలో ఉత్తర వియత్నాంమీద కూల్చి వేయబడిన అమెరికావిమానాలసంఖ్య 2 365కు చేరుకున్నది.

చైనా సరిహద్దుపై అమెరికా దాడులు

టోక్యో, అక్టోబరు 5

చైనా సరిహద్దుకు 10 మైళ్ళ దూరంలో ఉన్న వంతెనమీద నిన్న అమెరికన్ విమానాలు అగ్ని వర్షం కురిపించాయని, సైనిక ప్రతినిధి ఈరోజు సైగాన్‌లో ప్రకటించాడు. ఒక రైలు వంతెన, ఒక రోడ్డు వంతెనను ధ్వంసం చేయడానికి ఈ దాడులు జరిగాయని చెప్పాడు

దాడులుఆపే ప్రసక్తిలేదు

ఉత్తరవియత్నాంపై విమాన దాడుల్ని ఆపాలనే ప్రతిపాదన అమెరికా అధ్యక్షుని పరిశీలనలో లేదని, అమెరికా నౌకదళాల అధిపతి మోరన్ అన్నారు.

హైఫాంగ్ హార్బర్‌ను ఖస్మీపటలం చేయాలనే విషయం అమెరికా నౌకా బలగాల పరిశీలనలో వుందని చెప్పారు.

అమెరికా స్థావరంపై గెరిల్లాల దాడి

విద్యుద్ధ మందలం చేయువలోవున్న అమెరికా మెరైన్ స్థావరంమీద వియట్‌కాంగ్ దళాలు ఈరోజు అకస్మికంగా దాడిచేయటంతో స్థావరంలోని అమెరికా సైనికులు గుండెలు చేతబట్టుకుని రక్షణ కోసం పరుగులు తీశారు.

మొదటి దెబ్బలోనే మోర్టారతో గెరిల్లాలు 20 రౌండ్లు కాల్చారు.

గత వారంలో గెరిల్లాల దాడి పరిధంగా ధ్వంసమయిన ఈ స్థావరాన్ని ఇప్పుడే తిరిగి నిర్మించుతున్నారు.

కాంబోడియాపై అమెరికా దాడులు

భద్రతా సంఘానికి ఫిర్యాదు

న్యూయార్క్, అక్టోబరు 4

తమ సరిహద్దు గ్రామాలపై అమెరికా, దక్షిణ వియత్నాం విమానాలు పాశవికంగా దాడులు జరుపుతున్నాయని, కాంబోడియా ప్రభుత్వం ఈ రోజు భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది.

జూలై 12, సెప్టెంబరు 15 తేదీల మధ్య అమెరికా విమానాలు, దక్షిణ వియత్నాం విమానాలు తమసరిహద్దు గ్రామాలపై జరిపిన భయంకర దాడుల వివరాలను కాంబోడియా ప్రతినిధి భద్రతా సంఘం అధ్యక్షునికి అందజేశారు.

అమెరికా విమానాలు రాకెట్లు మోర్టార్లతో గ్రామాలను ధ్వంసంచేస్తున్నాయనీ ఆయన పేర్కొన్నారు.

సెప్టెంబరు 13 న 150 మంది అమెరికా సైగాన్ సైనికులు నిర్బంధ మందలం నిండిన తమ గ్రామంపై బాంబులు వేసి అమాయకులను హత్య చేశారని చెప్పాడు.

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ ప్రతినిధుల్ని సరిహద్దు గ్రామాలకు వచ్చి చూడవలసిందిగా కాంబోడియా కోరింది.

కొరియా ఏకీకరణ కమిషన్ రద్దుకు ప్రతిపాదన

న్యూయార్క్, అక్టోబరు 4

కొరియా ఏకీకరణ, పునరావాసం కోసమని ఏర్పాటుచేసిన బహుళ కమిషన్ కొరియాలో అమెరికా దురాక్రమణ విధానాలకు నిలయంగా మారిందనీ వెంటనే ఆ కమిషన్ రద్దు చేయాలని కాంబోడియా, ఎమెన్, కాంగో (బెల్జియం) ఈరోజు జనరల్ అసెంబ్లీలో కోరాయి.

జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశాలలో ఈ సమస్యను చేర్చాలని కోరాయి.

1950 లో బహుళ ఈకమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆస్ట్రేలియా, చిలీ, నెదర్లాండ్స్, పాకిస్తాన్ విరాజిల్లుతున్నాయి, థాయిలాండ్, యుగోస్లావియా ఈ కమిషన్‌లో వున్నాయి.

దక్షిణ కొరియాలో అమెరికా సైనిక యంత్రాంగం నెలకొనటంతో చేయబడుతోంది. ఐ. రా. స విపలమయ్యాయని అన్నాడు.

కొరియా ఏకీకరణ సమస్యను తేల్చవలసిందిగా ఉభయ కొరియాలని ఈ దేశాలు పేర్కొన్నాయి.

బ్రిటన్ విదేశాంగ మంత్రి మంకుపట్టు

లండన్, అక్టోబరు 4

వియత్నాం సమస్య విషయంలో అమెరికా తోకపట్టుకుపోయే విధానానికి స్వస్తి చెప్పాలని బ్రిటిష్ లేబర్‌పార్టీ తీర్మానించినా తన విధానాలను మార్చుకోవటానికి విదేశాంగ మంత్రి బ్రౌన్ మొండిగా తిరస్కరించారు.

పెరిఫెరీ ఇంటర్వ్యూలో ఆయనమాట్లాడుతూ. పదేళ్ళుగా మంత్రిగా నన్ను అంగీకరించటమో లేక మరొకరిని ఎంచుకోవటమో దేశం తేల్చుకోవలసిన విషయం. నా పట్టుకునేనుమారే ప్రసక్తిలేదు" అన్నారు.

లేబర్‌పార్టీ మహాసభలో తీవ్ర విమర్శకు గురయిన ధోరణినే బ్రౌన్ పెరిఫెరీ ఇంటర్వ్యూలో ప్రదర్శించారు.

పత్రికలపై ఆగ్రహం

బ్రౌన్ వ్యక్తిగత ప్రవర్తనను విమర్శిస్తూ బ్రిటిష్ పత్రికలలో వచ్చిన విమర్శలపట్ల ఆయన ఆగ్రహం వెలిబుచ్చారు.

"కొన్ని విషయాలను ఎత్రికలు వస్తాయంటాయి. వ్రాతపూర్వకంగా లేకపోయినా అవగాహనలో కొన్ని నిజాలనలున్నాయి" అన్నారు.

లేబర్‌పార్టీ మహాసభ సందర్భంలో తనని పోటోలు తీస్తున్న ప్రెస్ పోటో గ్రాఫర్లతో బ్రౌన్ గతవారం తగాదా ఎత్తాయి అతర్వాత బ్రౌన్ పై బ్రిటిష్ పత్రికలు ద్వేషం ఎత్తాయి

బ్రౌన్ యింకా యిలా అన్నారు. "నేను సాధారణంగా తాగే అలవాటు లేదని అబద్ధం చెప్పలేను. ఎంతో తీవ్రంగా పని చేస్తున్నాను. ప్రజలు అన్యహించుకునే ఇతర పనులేవీ నేను చెయ్యను."

"నాపై వత్రికల విమర్శకు కొంతబాధ్యత నాదికూడావుంది." అన్నారు.

కేరళ ఇంజనీర్ల ఆందోళన

గోవిందన్ నాయర్ విమర్శ

తిరువనంతపురం, అక్టోబరు 4

ఇంజనీర్ల కొర్కెలు సక్రమంగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కాయకష్టులా పని చేసింది. అయితే వారు మొండిపైపరిని అవలంబించారు. ఇంక వారివినతులు నిర్వర్తించడానికి కొత్తదారిని వియమించవలసి వస్తున్నది." అని కేరళ వ్యవసాయ మంత్రి శ్రీ గోవిందన్‌నాయర్ కమ్యూ) ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. ఆర్. కురూప్ (ఎన్.ఎస్.పి.) నేడిక్కడ అన్నారు.

ఈ యిద్దరు మంత్రులు ఎత్రికలవారితో ప్రసంగిస్తూ యీ విషయం వెల్లడించారు

ఇంజనీర్లపై ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ఉపయోగించడం సబబేనా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ గోవిందన్ నాయర్ అది ఎరిస్టులమీద ఆధారపడి వుంటుందని అన్నారు.

"వాస్తవంగా రాష్ట్రానికి ఇంజనీర్లు విలువైన సేవలు కలుగుచేస్తున్నారు. వారిపై యింకా కఠినమైన చర్యల్ని ఉపయోగించినా సరవాలేదు." అని ఆయన అన్నారు.

సమ్మె చేస్తున్న ఇంజనీర్ల పోస్టులను, పేర్కొనులను కొంతమంది వ్యక్తులు నాశనం చేశారన్న సంగతిపై తన అభిప్రాయం యేమిటన్న ప్రశ్నలకు సమాధానం చెబుతూ యిలా అన్నారు.

"ఎవరూగూడా చట్టవిరుద్ధ చర్యలు చేయగూడదు. అలా చేస్తే ప్రభుత్వ అధికారం బలహీనపడుతుంది."

శ్రీ గోవిందన్‌నాయర్ చెప్పిన విషయం సబబైనదని శ్రీ కురూప్ అన్నారు.

బిలాస్‌పూర్‌లో రైల్వేకార్మికుల నిరసన

బిలాస్‌పూర్, అక్టోబరు 5

హామీపత్రి చెయిమెంటును సవరించడం వలన యాత్రాల ప్రవేశానికి నిరసనగా అగ్నేయ రైల్వే మెన్స్ యూనియన్ బిలాస్‌పూర్ శాఖ ప్రతినిధులు రైల్వే డివిజన్ మేనేజర్‌కు కార్యాలయం ముందు నిన్న 24 గంటలు నిరాహార దీక్ష జరిపారు.

రాష్ట్రమంతటా విద్యార్థి సమ్మెలు

[1 వ పేజీ తరువాయి]

కళాశాలలకు సెలవులు రావడం మూలంగా ఆ కళాశాల విద్యార్థుల సమ్మెలో పాల్గొనే అవకాశం లేకపోయింది.

భీమవరంలో విద్యార్థి సమ్మె

భీమవరం, అక్టోబరు 4

మోడిఫైడ్ రెగ్యులేషన్స్ రద్దుకై ఆంధ్ర యూనివర్శిటీ అనుబంధ కళాశాలల విద్యార్థుల సమ్మె పోరాటం ప్రారంభమైంది

నేడు పిఠాపురం, గుడివాడ, మచిలీపట్నం, తెనాలి, చీరాల, రాజమండ్రి, కాకినాడ, తణుకు, మున్నగు పట్టణాలలో సమ్మె జరుగుతున్నట్లు వార్త

మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని, పశ్చిమబెంగాల్ లాకాపరిణామాలపై చర్చలు జరిపారు.

బెంగాల్ మార్క్సిస్టు శాసన సభ్యుల సమావేశం

రాజకీయ పరిస్థితిపై చర్చ

కలకత్తా అక్టోబరు 4

ఈరోజు సాయంత్రం కలకత్తాలో సమావేశమయిన బెంగాల్ మార్క్సిస్టుపార్టీ శాసన సభ్యుల సమావేశం రాష్ట్రరాజకీయ పరిస్థితిని గురించినదీర్ఘ చర్చలు జరిపింది

తాజాపరిణామాలు, గురించి పార్టీ డిప్యూటీ ముఖ్యమంత్రి జ్యోతిబాసు తమ పార్టీ శాసనసభ్యులకు వివరించారు

రేపటికే ఉపయోగ పక్షసంకుల శాసనసభా పక్షం సమావేశం జరగనున్న దృష్ట్యా ఈ సమావేశం జరిగింది. డాక్టర్ నాగానుజీతాట్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

శ్రీ భూపేష్‌గుప్తా ప్రసంగిస్తూ, కాంగ్రెసు తన పదవుల్వాడా పక్షసంకుల ప్రభుత్వాన్ని కూల్చివేస్తే, పశ్చిమబెంగాల్‌లో కమ్యూనిస్టుపారిసమ్మేళనం, హర్తాళ్ళమూలంగా తీవ్రమైన పోరాటం ప్రారంభించగలదని హెచ్చరించారు.

పక్ష సంకుల సంకటంతోపాటు నిలబడడానికి నిరయి యుచున్న శ్రీ అజయ్ ముఖర్జీని, శ్రీ భూపేష్ గుప్తా అభినందించారు.

కాంగ్రెస్ నాయకత్వం ఎంత ప్రయత్నించినప్పటికీ, పక్షసంకుల ప్రభుత్వం నిలబడ గలిగినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు

అతుల్య ఘోష్ వ్యాఖ్య

ఎవరు తోడ్పాటు లేకుండా ఎక్కడాయే ఎదుర్కొన్నాడనీ. అలా ప్రయత్నించడం కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు కోరినట్లు శ్రీ అతుల్య ఘోష్ నేడు ఢిల్లీలో బెంగాల్ పరిణామాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ వ్యాఖ్యానించారు

పశ్చిమ బెంగాల్‌లో పక్షసంకుల ప్రభుత్వం ప్రజల సహకార, సానుభూతులను ఇంకా పూర్తిగా కోల్పోలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో మధ్యమ ప్రభుత్వ స్థానంకు తాను వ్యతిరేకం కానని అయన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

కాంగ్రెస్ మంతనాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 4

పశ్చిమబెంగాల్ పరిణామాలపై కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేటిరాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో అరగంటసేపు సమావేశములు జరిపారు

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు పునర్నిర్మాణ సమస్య గురించి నేడు కూడా అధిష్ఠానవర్గం చర్చలు కొనసాగిస్తున్నది.

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చవాన్, అహార మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ పెద్దేశారుగా శ్రీ కామరాజ్‌తో చర్చలు జరిపారు.

నందా సిఫారసు చేసిన విధంగా పశ్చిమ బెంగాల్‌కు తాత్కాలిక సంస్థను ఏర్పాటు చేయడానికి అధిష్ఠాన వర్గంలో దాదాపు ఏకాభిప్రాయం ఏర్పడింది. కాగా, ఆ అల్పకాలిక సంస్థలో ఎగువపుకు ఎంత ప్రాతినిధ్యం యివ్వాలన్న విషయంలోనే ఏవిధంగా ప్రశ్నలు.

తాత్కాలిక సంస్థలో అన్నిగ్రూపులకు తగిన ప్రాతినిధ్యం వుండాలని శ్రీ అతుల్య ఘోష్ పట్టుబడుతున్నట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా, పశ్చిమ బెంగాల్‌లో మధ్యమ ప్రభుత్వం స్థాపించడానికి అనుమతించాలని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసులోని ఒక వర్గం కోరుతున్నది. కాంగ్రెసు నాయకత్వంపై వత్తిడి తెస్తున్నారు.

కాంగ్రెసేతర ప్రతిపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రంలో మైనారిటీ ప్రభుత్వాల స్థాపన పట్ల కాంగ్రెసు కార్యవర్గం ఇంతకు ముందు అనుమతించింది.

భారతదేశంలో లోపభూయిష్టమైన కోళ్ళ పెంపకం

హైదరాబాద్ సదస్సులో కొండా లక్ష్మణ్ విమర్శ

హైదరాబాద్, అక్టోబరు 5

భారతదేశంలో కోళ్ళ పరిశ్రమ అస్తవ్యస్తంగావున్నది. ఇది తగువిధంగా యెంతమేరకు అభివృద్ధి కావటంలేదో కనిపెడితే వాటిని పరిష్కరించవచ్చని రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడిక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వారు యేర్పాటు చేసిన అఖిలభారత కోళ్ళ పెంపకం పరిశోధన సదస్సును ప్రారంభోత్సవం చేస్తూ కోడిమాంసం, గుడ్ల తరలింపుకు ధరలకు దొరికే మాంసంలో పోటీపడవలసిన అవసరం లేదని, మంచి కోళ్ళపెంపకం, మాంసం అందచేస్తే కోళ్ళపెంపకం అభివృద్ధి గాగలదని ఆయన అన్నారు.

సమస్యకు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ శ్రీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

ఎంబాడ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర గుజరాత్‌లతో సహా దేశవ్యాప్తంగా ప్రతినిధులు పాల్గొనుకున్నారు.

సమస్య మూడు రోజులపాటు జరుగుతుంది.

అంతకుముందు ఎకు సంపర్క ప్రత్యేక్షణ సి. కృష్ణారావు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

శ్రీయుం. జె దేశాయ్ మృతి

విదేశాంగమంత్రిత్వశాఖ మాజీ ప్రధాన కార్యదర్శి

న్యూఢిల్లీ, అక్టోబరు 5

కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయ్ బెల్జియంలో గతరాత్రి మరణించారు.

గత కొన్ని మాసాలుగా శ్రీ దేశాయ్ బ్రూసెల్స్‌లో వుంటున్నారు. అస్వస్థత కారణంగా ఇటీవల బెల్జియంలో హాస్పిటల్‌లో చేరారు.

ఫోర్డ్ సమ్మె కొనసాగింపు

సమ్మె నిధికై యూనియన్ విజ్ఞప్తి

చికాగో అక్టోబరు 5

ఫోర్డ్ మోటార్ కంపెనీ కార్మికులు అదనపు వేతనాల సాధనకు సాగిస్తున్న సమ్మె పోరాటాన్ని, అవసరమయితే దీర్ఘకాలం కొనసాగించటానికి వీలుగా యునైటెడ్ ఆటోవర్కర్స్ యూనియన్ సమ్మెనిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని యూనియన్ కార్యదర్శి కోశాధికారి ఎరల్ మాస్సవె ఈ రోజు విజ్ఞప్తిచేశారు.

సంఘటితంవల్లనూ విశాల పరిషత్తానికి పోర్డ్ కంపెనీ పనిచేయించుట విముఖత వదర్శించటంలో గత సెప్టెంబరులోనుండి ఈ ఫోర్డ్ కంపెనికి చెందిన మోటారు వర్కర్లు కాటర్‌పిల్లర్ ట్రాక్టర్ వర్కర్లు సమ్మెసాగిస్తున్నారు. సమ్మెచేస్తున్న లక్ష కి పేల మంది కార్మిక బంధువుల కనీసావసరాలకు గాను యునైటెడ్ ఆటో వర్కర్స్, యూనియన్ నిధి నిమిత్తం 2 కోట్ల డాలర్ల ఖర్చుపెడుతున్నదని యూనియన్ కార్యదర్శి చెప్పారు.

సమ్మె విజయవంతం అయితే పోర్డ్ కార్మికులకు నెలకు అదనంగా 3.3 కోట్ల డాలర్లు లభించుతుంది

సమ్మెచేస్తున్న సోదర కార్మికుల సహాయార్థం యునైటెడ్ ఆటో వర్కర్స్ యూనియన్‌లోని మీరా సభ్యులు ఉదారంగా విరాళాలు యివ్వాలని యూనియన్ కార్యదర్శి కోరారు

పోర్డ్ కంపెనీలో సమ్మె ప్రారంభం అయ్యినాటికి యూనియన్‌దగ్గర సమ్మె నిధి 6 కోట్ల 65 లక్షల డాలర్లు వుంది. యూనియన్ సమ్మెకు గడువు పొడిగించటానికి 5 డాలర్లు పొదుపుగా విరాళంగా యివ్వవలసి సమ్మెనిధి అవసరం పెరగకుండేటట్లు యూనియన్ తెలిపింది.

1970 లో తిరిగి మోటారువర్కర్ల సమ్మెలు మొదలయినప్పటి నుండి యూనియన్ సంఘటితులు ప్రారంభించబడ్డటికి సమ్మె నిధి కనీసం 20 కోటి డాలర్లు మేరకయినా అభివృద్ధి చేయవలసిన కార్యదర్శి చెప్పారు.

ప్రస్తుతం సమ్మెచేస్తున్న పోర్డ్ కంపెనీ కార్మికులకు యునైటెడ్ ఆటో వర్కర్స్ యూనియన్ వారికి 20 నుండి 30 డాలర్ల సరుకు అందుతున్నది.

యూనియన్‌కు సభ్యుడు ప్రతివారం చెల్లించాల్సిన మొత్తాన్ని పెంచటానికి ఆటో వర్కర్స్ యూనియన్ ప్రత్యేకసమావేశం జరిపి ఆదివారం డిట్రాయిట్‌లో జరుగుతుంది.

గుల్‌బర్గాలో ప్రజాపక్ష ఆహారాందోళన

కమ్యూనిస్టు తదితర పార్టీల ప్రతినిధుల నిరాహారదీక్ష

గుల్‌బర్గా అక్టోబరు 5

పేరేరించిన జొన్నలు వినియోగదారులకు పంపిణీ చేయడానికి వీలుగా చౌకదుకాణాలు మూసివేయటం చేయాలని, దసరాకు, దీపావళి పండుగలకు ఎందరికి తగినంత రేషన్ వస్తువులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నాగరిక సమితి ప్రతినిధులు 32 మంది గుల్‌బర్గాలోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ముందు నిన్న 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఈ నాగరిక సమితిలో కమ్యూనిస్టు, మార్క్సిస్టులు, యస్ యస్ పి, పి యస్. పి. స్వతంత్ర కిసాన్ సభ ప్రతినిధులు వున్నారు.

పూరేగింపుగా వెళ్ళి యీ నిరాహారదీక్ష ప్రారంభించారు

దొంగ రేషన్ కార్డులు నిషేధించాలనీ సహకార సంస్థల పైన్నుగ పరిశీలన అవసరమని డిమాండ్ చేశారు

లంచం తీసుకొంటూ పట్టుబడిన జి. సి. టి. వో

విజయవాడ అక్టోబరు 4

నేటి ఉదయం విజయవాడ పాత బస్టీలో ఒక బట్టలషాపు యజమాని శ్రీ బి నరసింహారావు వద్ద నుండి, డి. సి. టి వో శ్రీ నీలాకాశ అగ్రవాల్ రు 100 లు లంచం తీసుకొంటుండగా, అవినీతి నిరోధకశాఖవారు వారలేండి డి.ఎస్.పి శ్రీ ఎస్.ఎస్ మూర్తి, అవినీతి నిరోధకశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. కృష్ణమూర్తి తదితర సిబ్బందితో వెళ్ళి పట్టుకున్నారు.

లంచం తీసుకుంటుండగా పట్టుబడిన అధికారి ఇంటిని సోదా చేసి రు 1200లను అవినీతి నిరోధక శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

డి. సి. టి. వోను అరెస్టుచేసి బెయిల్ పై విడుదల చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

మున్సిపల్ ఎన్నికలలో కాగజ్‌నగర్‌లో ఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థుల విజయం

కాగజ్‌నగర్ అక్టోబరు 5

కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి ఒకరు, పార్టీ బలపర్చిన మరొక అభ్యర్థి గెలుపొందారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. తిమ్మయ్యరావు 4 వ వార్డునుండి 157 ఓట్లు మెజారిటీతో ఈ ఎన్నికల్లో గెలుపొందారు. ఈయనతో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 8 ఓట్లు మాత్రమే వచ్చాయి. పార్టీ సానుభూతి పరుడయిన శ్రీ అన్నయ్యగారు తనతో పోటీచేసిన ముగ్గురు ప్రత్యర్థులను ఓడించి గెలుపొందారు.

మార్క్సిస్టుపార్టీకి చెందిన శ్రీజి సత్యనారాయణ 13వ వార్డునుండి ఎన్నికయినారు

ఫోర్టు థియేటర్ పునరుద్ధరణ యత్నాలు

అభిమాని లింక్ హత్యచేయబడిన పోటు

వాషింగ్టన్ అక్టోబరు 4

అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ హత్యగావింపబడిన థియేటర్ ఫోర్డ్ థియేటర్ తిరిగి ప్రారంభించే ప్రయత్నాలు నేడిక్కడ ప్రకటించారు.

ఈ విషయాన్ని జేసీ యంగ్‌బాల్ కార్యదర్శి ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు లింకన్ హత్యచేయబడిన తర్వాత ఫోర్డ్ థియేటర్‌లో ప్రదర్శన కార్యక్రమాలు ఆపివేయబడినాయి 1865 ఏప్రిల్ 14 న అబ్రహం లింకన్‌ను. అక్కడ నటిస్తున్న జాన్ బూత్ హత్య చేశాడు.

బియ్యానికి మొగల్తూరు ప్రజల ఇక్కట్లు

మొగల్తూరు, అక్టోబరు 2

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా మొగల్తూరు గ్రామ ప్రజానీకం బియ్యంకొరకు నానాఅగచాట్లు పడుతున్నారు.

ఈ గ్రామంలో దాదాపు 20 వేలమంది జనాభాఉన్నారు. వీరిలో సుమారు 3000 మంది బియ్యం ఏరోజుకు రోజు మార్కెట్టులో కొని తినే వారే అంటేగాక ఈ గ్రామానికి చుట్టూ వున్న గరువు నాలుగైదు గ్రామాలప్రజానీకంకూడా మొగల్తూరు మార్కెట్టుకువచ్చి, బియ్యంకొనుక్కు పోవాలి. వీరందరికి రోజుకి దాదాపు 40:50 క్వింటాళ్ళ బియ్యం అవసరం ఈ విషయమై పాలకొల్లు సివిల్ సప్లయి అధికారులకు అనేక మహజర్లు పిటిషన్లు పంపుకోవడం జరిగింది సివిల్ సప్లయి అధికారు పెద్దలు 15 న మొగల్తూరు వచ్చి ప్రజలకు ఏవిధమైన ఇబ్బంది కలుగకుండా ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకూ రెండు డిపోలు తెరిపించి అమ్మడానికి సరుకు సరుకులు వాగానం చేసి, ఆరోజు తాను దగ్గర వుండి ఆ పద్ధతిగా చేశారు.

కానీ ఆ నిర్ణయం ఒక్క వారంకూడా అయిన జరగలేదు తిరిగి ప్రజల ఇక్కట్లు మామూలైనవి. డీలర్లను అడిగితే రోజుకు 18 బస్తాలే అమ్మాలని తమకు పర్మిట్లు ఇచ్చినట్లు చెప్తున్నారు. ఒక్క డిపో మాత్రమే తెరవమని చెప్పారంటున్నారు.

ఈ డీలర్ల వద్దనుండి తిరిగి సివిల్ సప్లయి అధికారులకు లేగా అయిన ఏమీ పట్టించుకోలేదు, ఈ పరిస్థితిలో ప్రభుత్వం వారు తగిన చర్యలు తీసుకొని ప్రజానీకానికి బియ్యం సక్రమంగా సరఫరా చేయాలని గ్రామ కమ్యూనిస్టునాయకులు శ్రీ కె. వెంకటేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు.

ప్రదేశ్ ఆయుర్వేదోత్సవం

స్వర్ణోత్సవాలు

విజయవాడలో నవంబరులో

విజయవాడ, అక్టోబరు 2

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద విద్యాపరిషత్ స్వర్ణోత్సవములు 1967 నవంబరు 17, 18 తేదీలలో విజయవాడలో జరగనున్నవి.

ఈ విషయాన్ని తెలుపుతూ ప్రదేశ్ ఆయుర్వేద వైద్య ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కవిరాజ మోహన్ ఇలా ప్రకటిస్తున్నారు.

ఆంధ్రలో ఆయుర్వేదోద్యమము 1917 నవంబరు 17 వ తేదీన విజయవాడలో ప్రారంభమైనది. ఈ ప్రారంభమునకు పండిత వైద్యరత్న డి. గోపాలదాస్యుడు, డా. అనంత లక్ష్మీపతి యింకా అనేకమంది ప్రముఖ పండితులు పాల్గొన్నారు. తదాది నేటివరకు ఈ ఉద్యమము నిర్విఘ్నముగా ఆయుర్వేదీయుల స్వకీయతతో నిర్వహింపబడుచున్నది.

1967 నవంబరు 17 నాటికి యీ ఉద్యమము మరుసు 51 సంవత్సరములు ప్రారంభమగుచున్నది గనుకనే యీ సంవత్సరము మన ఉద్యమమునకు స్వర్ణోత్సవములు జరుపుకొనుటకు ఉత్తమమనిపించింది. కార్యక్రమము సిద్ధపరచి చేయుచున్నాము.

మున్సిపల్ ఎన్నికలు

కరీంనగర్ అక్టోబరు 5

కరీంనగర్ జిల్లా మొగిలాలపల్లి మున్సిపల్ కమిటీకి సహకార సంఘం ఎన్నికలు నవంబరు 25 న జరిగినవి.

అధ్యక్షులుగా శ్రీ నాయిల్ల చిన్నరామయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ అన్న చినకొమరయ్య, కార్యదర్శిగా శ్రీ నాయిల్ల మల్లయ్య, కోశాధికారిగా శ్రీ ఎర్రగొల్ల రాజయ్య, వైస్‌ఛైర్మన్‌గా శ్రీ యుగుటి బంధాలు ఎలయ్య, సనిల్ల ఓదయ్య, ఆర్ల అయిలయ్య, పెద్ద రాఘవయ్య, ఈర్ల ఓదయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

విజయవాడ సివిల్ సప్లయ్ సమస్యపై 8 వ తేదీన పురప్రముఖుల సమావేశం

విజయవాడ, అక్టోబరు 5

విజయవాడపట్టణంలో సివిల్ సప్లయీ సమస్యలు ఇబ్బందులు - బస్‌హుడ్ మంజూరు కార్మికుల సహకార సంఘం ఎన్నికలు పట్టణంలో సివిల్ సప్లయ్ సమస్యలు గురించి చర్చించటానికి ఈ నెల 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు పెద్దింట్ల హనుమంతరాయ గ్రంథాలయంలో పురప్రముఖుల, వివిధ పంపాల కార్యక్రమాలకు సమావేశం జరగనుండగా సప్లయ్ సమస్యల సంఘం అధ్యక్షి కార్యదర్శులు నేడొక ప్రకటన చేశారు.

'విశాలాంధ్ర' మాసోత్సవ సందర్భంలో చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు గమనించారా ?

మీపు చాయితికి, మీగ్రామలైబ్రరీకి విశాలాంధ్ర వస్తున్నదా, లేనిచో వెంటనే చందా కట్టండి !

విశాలాంధ్ర

ఐక్యసంఘటన మంత్రివర్గంపై బిర్లా-నందాలకుట్ర వైఫల్యం

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కూలదోసేందుకు జరిగిన కుట్రలు విఫలమైనాయి. చైతన్యవంతులైన బెంగాల్ ప్రజలు ఈకుట్రలను వమ్ముచేశారు

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు యస్ ఎ. డాంగే, భూపేష్‌గుప్తా వగైరా స్వయంగా కలకత్తా వెళ్ళి కాంగ్రెస్‌పార్టీ పన్నాగాన్ని భగ్నం చేశారు. "ఐక్యసంఘటన ప్రభుత్వం మరి కొంత కాలం సాగుతుందని" వివిధ పార్టీలతో చర్చల అనంతరం వారు అభిప్రాయం వెల్లడించారు

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ తాము రాజీనామా యివ్వనని, కమ్యూనిస్టేతర మంత్రివర్గాన్ని తాను ఏర్పరచే సమస్యేలేదనీ ప్రకటించారు అందుచేత నేటి వార్తల ప్రకారం ప్రస్తుతానికి నందా బిర్లా ప్రయత్నాలు విఫలమైనట్లుగా ఎంచవచ్చు

ఐతే ఈ కుట్రలో ముఖ్యపాత్రధారి హుమాయూన్ కబీర్ బెదిరింపు వార్త కూడ నేటి పత్రికలలో వుంది 15 రోజులలో కమ్యూనిస్టులను మంత్రివర్గం నుంచి తొలగించకపోతే తమ గ్రూపు ఐక్యసంఘటన నుంచి నిష్క్రమించుతుందని అజయ్ ముఖర్జీకి కబీర్ శ్రీముఖాన్ని అందజేసినట్లు తెలుస్తూంది సోల్గవ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశానికి ఆహారమంత్రి డాక్టర్ పి సి ఘోష్ గైరు హాజరయినట్లు కూడ తెలుస్తూంది. డాక్టర్ ఘోష్ నాయకత్వాన కాంగ్రెసుపార్టీ తోడ్పాటుతో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరచేందుకు మరో కొత్త పన్నాగం జరుగుతున్నదని వార్తలు తెలుపుతున్నాయి

ఐక్య సంఘటనలోని పార్టీలు, గ్రూపులన్ని జనరల్ ఎన్నికల సమయంలో గత ఇరవై యేళ్ళ కాంగ్రెసు దుష్పరిపాలనను ఖండించినవే. కాంగ్రెసు హయాంలోని అవినీతిని ఏవగించుకొన్న ప్రజానీకం ఐక్యసంఘటన మంత్రివర్గంలోని పార్టీలను గెలిపించాయి ఈ పార్టీల మధ్య విభేదాలున్నప్పటికీ, ఎన్నికల్లో కాంగ్రెసు ఓటమి అనంతరం వ్యక్తమైన ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే కాంగ్రెసును ఓడించిన పార్టీలన్నీ అజయ్ ముఖర్జీ నాయకత్వాన మంత్రివర్గం ఏర్పాటుకు అంగీకరించాయి

కలకత్తాలోని బడా పెట్టుబడిదారులకు బెంగాల్ భూస్వాములకు ఐక్యసంఘటన మంత్రివర్గం కొనసాగడం కంటగింపుగా వుంది. బంగ్లా కాంగ్రెసులోని కబీర్‌వర్గాన్ని తమ చెప్పుచేతుల్లో పెట్టుకున్నారు రాష్ట్ర కాంగ్రెసులోని ముఠా తగాదాలను సాకుగా తీసుకుని ఆ కమిటిని రద్దు చేస్తూ, అడ్‌హాక్ కమిటీని నియమించుతానని నందా ఆడిన నాటకమంతా బంగ్లా కాంగ్రెసును తమ వైపు ఆకర్షించడానికి చేసిన పన్నాగమే

కమ్యూనిస్టేతర మంత్రివర్గం ఏర్పరచడానికి అంగీకరిస్తే అజయ్‌ముఖర్జీకే నాయకత్వం యిస్తామని ఎరవేశారు. కలకత్తాలోని అమృతబజారు పత్రిక మొదలు మద్రాసులోని హిందూ పత్రిక వరకూ గుత్తవ్యాపారుల పత్రికలన్నీ విషప్రచారం సాగించుతూ ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని అంతంచేయాడానికి తాపత్రయపడ్డాయి

పశ్చిమబెంగాల్ ప్రజలు ఆహారకొరత నిరుద్యోగ సమస్య పలితంగా ఎన్నోకష్టాలుపడుతున్నారు కానివాటికి బాధ్యత ఇరవై సంవత్సరాల కాంగ్రెస్ పాలనదేనని వారికి తెలుసు నేటికీ కేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ఐక్యసంఘటన మంత్రివర్గానికి అనేక చిక్కులు కలిగించుతున్న విషయం బెంగాల్ ప్రజలుఎరుగుదురు ఐక్యసంఘటన మంత్రివర్గంకొనసాగాలనీ, ప్రస్తుత చిక్కులను అధిగమించాలనే బెంగాల్ ప్రజలు వాంఛిస్తున్నారు.

ఈ సత్యాన్ని గమనించకుండా కుట్రలద్వారా ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కూలదోసేందుకు చేసే ప్రయత్నాలన్నీ కేవలం నేల విడచిన సాములాంటివే వీటిని ప్రజాద్రోహంగానే బెంగాల్ ప్రజానీకం పరిగణించుతుంది

ఐతే ఐక్యసంఘటనలోని పార్టీలన్నీ మరింత ఐకమత్యంగా పనిచేయడం అవసరం ద్రోహం తలపెట్టిన డాక్టర్ ఘోష్‌లాంటి వారియెడల ఎలాంటి చర్య తీసుకోవాలో తక్షణం నిర్ణయించుకోవాలి తాము రూపొందించుకున్న నిబంధనావళికి కట్టుబడి వుండుటయేగాక, కనీస కార్యక్రమాన్ని ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు జరుపడంలో ప్రత్యేక శ్రద్ధవహించాలనీ వుంటుంది

మార్క్సిస్టుపార్టీ నాయకులు కొందరు అనుసరించుతున్న దుందుడుకు పోకడలను సాకుగా తీసుకుని, కేంద్ర హోంమంత్రి శ్రీ ఛవన్ సైన్యాలను పశ్చిమ బెంగాల్‌కు తరలించారనీ, పొరుగు రాష్ట్రాలనుండి పోలీసు బలగాలను సమీకరించారనీకూడ తెలుస్తున్నది కేంద్ర ప్రభుత్వాధికారాన్ని దుర్వినియోగం చేసేందుకు, ఎన్నికల్లో ఓడిపోయిన తమ పార్టీని తిరిగి అధికారంలో ప్రతిష్ఠించేందుకు కేంద్ర మంత్రులు తయారయ్యారంటే వారికి ప్రజాస్వామ్యం యెడల ఏ మాత్ర విశ్వాసం లేదని రుజువవుతోంది భారత ప్రజలు ఈ నిరంకుశ ధోరణిని సహించరని హెచ్చరించుతున్నాం

అదే సందర్భంలో ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని విచ్ఛిన్నం చేసే దుందుడుకు చర్యలను సాగించడం క్షేమకరంకాదనీ, ఓరిమి తప్పి పోకడలను విరమించాలనీ మార్క్సిస్టు సోదరులను హెచ్చరించుతున్నాం.

అస్సాం నదులకు వరదలు

షిల్లాంగ్, అక్టోబరు 4

గత కొలదిరోజులుగా పడిన భారీవర్షాల పలితంగా అస్సాం రాష్ట్రంలో నదులు పొంగుట వాగుతున్నాయి. అయితే ఇంకా ప్రమాదపూర్వక వరదమట్టం మాత్రం ప్రమాద స్థాయిని దాటలేదు.

సోనాంగీజిలాలో చాలాబోట్లు వరదలవల్ల రోడ్లు మునిగిపోయాయి. గంధమవి రాక పోకలను అంతరాయం ఏర్పడింది.

షిలాంగ్, నిలిచార్, నిలిచార్, బ్రాహ్మంగ్ రోడ్డువెంట రాకపోకలను నిలిపివేశారు.

మధ్యవర్తిత్వ కమిషన్ పట్ల ఎమెస్ విముఖత

ఢిల్లీ, అక్టోబరు 4

ఎమెస్ వివాదంపై మధ్యవర్తిత్వం నెరపటానికి అత్యవసర కేంద్ర శాసనశాఖ ఏర్పాటు చేసిన కమిషన్‌తో సంప్రదాయానికి ఎమెస్ సివిల్ అధ్యక్షుడు అభిప్రాయాలలో తేడాలున్నట్లు తెలిపారు.

నదీజలాల పంపకంలో మహారాష్ట్ర, మైసూర్ల వాదనలు సహేతుకంకావు

కృష్ణా గోదావరీ జలాల పంపకం విషయమై ఆంధ్ర, మైసూర్, మహారాష్ట్రాల ముఖ్యమంత్రుల దీక్షితము సమావేశం జరుగుతున్నది ఈ సందర్భంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి పాత్ర సంబంధ [illegible] శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎంపిన లేఖ సారాంశం కిందపొందుపరచుతున్నాం(పలా)

నదీజలాలు కొన్నిరాష్ట్రాల గుండా ప్రవహిస్తున్నపుడు ఆ నీటిని అన్ని రాష్ట్రాల వారు "జాతీయ అవసరాల దృష్ట్యా" వాడుకోవాలి.

నదికి ఎగువలోవున్నరాష్ట్రాలవారు తమ రాష్ట్రంలో ఎడిన వర్షం వల్ల వచ్చిన నీరంతా తమదే అనటం న్యాయంకాదు.

అక్కడ ఎంతవరకు భూమి సాగుకు సిద్ధంగా ఉన్నదో ఎక్కడ తక్కువవర్షంతో ఉత్పత్తి సాధ్యం అవుతున్నదు విషయాలను కూడా పరిశీలించాలి.

భారత ఆహార అవసరాల దృష్ట్యా ఆ నీటిని ఆహార ధాన్యాల ఉత్పత్తికి ముఖ్యంగా వరి ఉత్పత్తికి వినియోగించి తీరాలి.

వరి ఎక్కడ అతిహెచ్చుగా, తక్కువ ఖర్చుతో, తక్కువకాలంలో ఉత్పత్తి జరుగుతుందో గమనించాలి.

ప్రస్తుతం 20 ఏళ్ళ నుండి కొనసాగుతున్న ఆహార లోటుదృష్ట్యా జాతీయఆత్మరక్షణ అవసరాల సంతృప్తి పరచిన తరువాతనే ప్రాంతీయ విషయాలకు ప్రాముఖ్యత నివ్వాలి

సాగు భూముల కొరకే నీటి వినియోగం

భారతదేశంలో ఆంధ్రలో కృష్ణానది ఒడ్డున 60 శాతం భూమి సాగుకు సిద్ధంగా ఉన్నది. ఏపటా ఈ రాష్ట్రం నీటిలోటు మూలంగా 30 నుండి 50 కోట్ల రూపాయల వరకు ఈ 20 ఏళ్ళ నుండి నష్టం పొందుతోంది.

జాతీయ అవసరాల దృష్ట్యా ఆ నష్టం తలగకుండా చేసే నిమిత్తం ఈ నీటిని వినియోగించాలంటే కాదని ఎవరైనా అనగలరా?

మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల వాదన ప్రకారం కృష్ణానదికి దాని ఉపనదులకు 65 శాతం నీరు తమ రాష్ట్రాలలోనే వర్షరూపేణాల లభ్యమౌతుంది కాబట్టి ఆ నీరంతటిని తామే వినియోగించుకుంటా మంటున్నారు.

ఈ వాదనే 1951 లో మద్దతు లభించి దాని మూలంగానే నీటి పంపిణీ వివాదం ఏర్పడి ప్రస్తుత అహేతు సంక్షోభం యత్లేరింది. ఇప్పుడుకూడా ఇంకా ఆ వాదనే బలపరి దేశ పరిస్థితులను యింకా విషమింప చేస్తారా?

ఈ వాదనే సరియైనదైతే రాజస్థాన్ కాలువ రాజస్థాన్ రాష్ట్రానికి లభించేదికాదు. ఈజిప్టుకు నైలునది నీళ్ళు లభించవు. టిబెట్, బ్రహ్మగ్వాల్, నేపాల్‌లు గంగానదిలో కలిసే ఉపనదుల నీటిని ఆపివేసేవారు. కాబాలంటే సింధునది నీటి నంతటినీ మన దేశం ఆపివేయవచ్చు.

నిజం చెప్పాలంటే మద్రాసు 600 ఏళ్ళ నుండి చాతుకొంటున్న కావేరీ జలాలు వారికి లభించి తీరాలేదే కాదు

కాబట్టి నది ఒక దేశంలో ప్రవహిస్తోందా కొన్ని రాష్ట్రాలలో ప్రవహిస్తోందా అన్న వాదన దోషభూయిష్టమైనది.

నదీ ప్రాంత భూములు మహారాష్ట్ర మైసూర్లలో హెచ్చే అయినా సాగుకు వనికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న భూములూ వే ఆంధ్రకన్న చాలా తక్కువ.

	కృష్ణాతీర భూములు	సాగు నీరు నిచ్చేవనవి
	లక్షల ఎకరాలలో	
మహారాష్ట్ర	168	20
మైసూరు	270	65
ఆంధ్రప్రదేశ్	177	140

ఆ రాష్ట్రాలు కోరిన మేరకు జలాలను మంజూరుచేస్తే కృష్ణలో సమృద్ధమైన వార్షిక సరాసరి ప్రవాహం నీరు 66 శాతం వుంటుందని లెక్క కట్టారు.

కృష్ణానది నీరు వరదలుగా ప్రమాదకరంగా పొంగుతూ ప్రకారం జరుగుతోంది. ఈ విధానాన్ని 1896 నుండి 1946 వరకు ఎత్తుగనున్న పంచవత్సరాలవరకు తొంభయ్. మైసూరు, మద్రాసు, పంజాబ్ రాష్ట్రాలు అంగీకరించాయి.

సరాసరి ప్రకారం 1976 టి. ఎం. సి. డాంకుంటుపని తేలింది. అయితే ఇది 54 సంవత్సరాలలో 31 ఏళ్ళలో మాత్రమే ఉంటుంది. కాబట్టి ఇది సమ్మతమైంది కాదు.

54 సంవత్సరాలలో 30 సంవత్సరాలకు 1800 లో 87 సంవత్సరాలకు 1700లో 44 సంవత్సరాలకు 1450 టి. ఎం. సి. ల సమ్మక ప్రవాహ లెక్క తేలింది.

డెల్టాభాగంలో నీటి వినియోగం అయిన తరువాతనే ఈ ప్రవాహం లభిస్తుంది.

కాబట్టి 54 సంవత్సరాలలో 44 సంవత్సరాలకు గల నీరే సరియైన సమ్మతగినది. 64 ఏళ్ళలోను 10 ఏళ్ళలో మాత్రమే నీటి వరదలు దెబ్బ తినడానికి అవకాశం ఉంటుంది.

సమ్మకమైన వార్షిక ప్రవాహం లెక్క తక్కువ అవుతున్నకొద్దీ దొరికే నీటిమొత్తం హెచ్చుయినట్లు కన్పిస్తోంది మైసూరువారి లెక్క ప్రకారం. ఈ ప్రవాహం లెక్క 75 శాతం ఎంచుకుంటే కూడనని మైసూరు సూచిస్తోంది. దాని ప్రకారం 54 సంవత్సరాలలో 13 సంవత్సరాలు వంటలు దెబ్బతినవచ్చును. అంటే 4 ఏళ్ళకు ఒకసారి ఒక సంవత్సరం వంట నష్టం.

66 శాతం ప్రవాహం లెక్కపై ప్రాజెక్టుల నిర్మాణము కొనసాగితే ఆరు సంవత్సరాల కొక మారు వంటలు దెబ్బ తినడానికి అవకాశం ఉంటుంది ఈ రెండిటా రేటు తెడవక దాన్నే కోరుకుంటాను 75 శాతం సమ్మక ప్రవాహంపైన కట్టే ప్రాజెక్టులకు బర్చెక్కువ అవుతుంది.

1920 వరకు నీటి వనరులను కేంద్ర ప్రభుత్వమే నిర్వహించేది కాబట్టి ఎవరికీ నష్టం కలగకుండా వనరుల నాశనే. పైన చెప్పిన విధంగా 1951 నిర్ణయమూరో కొన్ని దోషాలుకూడా చేర్చటం జరిగింది.

రాజకీయ వత్తిళ్లకు గురై కొంచెం ఇంజనీర్లు తక్కువ నవాహాల మేరకే ప్రణాళికలను నిర్మాణ చేయడం జరగలేదు. మీరు మీ ప్రణాళికలను నిర్మించుకోండి, కాని నీటి పంగతి మాత్రం మీకు సమ్మకంలేదనే నమ్మకంతో వారంటున్నారు.

వర్షాలు నదులు చక్రభ్రమణకలవు. నీటివిషయంలో కాస్త్రీయ అధ్యయనం జరగవలసి ఉన్నది. కాబట్టి 54 సంవత్సరాల పాటు ప్రవాహాన్ని గమనించి కట్టిన సమ్మక వార్షిక ప్రవాహాల లెక్కపై చేయబడ్డ నిర్ణయం కొంతవరకు సత్యమైనది.

1951 లో ఇంజనీర్లు హెచ్చు ప్రవాహాన్ని కొంతలో నిలిపివేశారు. అయితే ఈ నిలిపిన ఎలాగున్నా వాటిని అమలు జరపటానికి మాత్రం అన్ని వకాశాలు అమోదించారు.

కాబట్టి 1951 సమావేశానికి ముందు ఈ విషయం ముప్పై పూర్వాధారం లేదని ఈ సమస్యను తీర్చడంగా ఆలోచించలేదని మైసూరు కాని మహారాష్ట్ర కాని అనటంలో నిజంలేదు. 69 శాతం కృష్ణానది ఆంధ్రలో ప్రవహిస్తుంటే 47 శాతం నీళ్ళు మాత్రమే భూమి సాగుకు ఇచ్చినందుకు ఆంధ్ర రాష్ట్రమే ఈ విషయం గురించి ఫిర్యాదు చేయాల్సింది. 1968 లో కేంద్రం మరికొంత కోత పెట్టింది.

ముఖ్య వివరాలు

1951 లో ప్రణాళిక సంఘం అధ్యక్షతలో ఈ మూడు రాష్ట్రాల ఇంజనీర్ల కేంద్ర జల విద్యుత్ సంఘ ఇంజనీర్ల సమావేశంలో మూడు రాష్ట్రాల అభిప్రాయాలన్ని అనంతరం ఒక ఒప్పంద పత్రాన్ని తయారు చేశారు.

మహారాష్ట్రవారు ఒక 17 సంవత్సరాల ప్రణాళిక

శ్రీ తెన్నేటి విశ్వనాథం

(పార్లమెంటు సభ్యులు)

కను సమర్పించి దానిపై ఈ సమస్య పరిష్కారం కావాలని కోరారు.

మైసూరు మహారాష్ట్రాలు విజయవాడ రికార్డులలో చూపిన లెక్కలకన్నా ఎక్కువనీరు కృష్ణానదిలో ఉన్నదని భావన చేశారు.

అయితే వారికి ఈవిషయాన్ని రుజువుపర్చడానికి సరియైన ఆధారాలు లేవు.

(ఆ సమావేశం వివరాలనుకూడా శ్రీ తెన్నేటి ఈ లేఖతోబాటు ప్రధానికి పంపారు.)

నదిలో ధ్యమమ్యే నీటి మొత్తానికి కెట్టింపుమొత్తం కావాలనిఆరెరెండు రాష్ట్రాలు కోరాయి. దానిమూలంగా నదిలోని నీరు విభజింపబడింది. అంగీకరించినప్రవాహ జలాలను కాకాల వారీగా రాష్ట్రాలకు విభజించారు. విజయవాడ రికార్డులలో ఉన్నదానికన్నా ఎక్కువ నీరు కృష్ణలో ఉన్నదన్న మహారాష్ట్ర మైసూరును సంతృప్తి పరచేందుకు ఆ హెచ్చుమొత్తం నీటిని కూడా విభజించారు

మహారాష్ట్రవారు పశ్చిమనీళ్లలో ముళ్ళిస్తోన్న 67.5 టి. ఎం. సి. ల నీరు వట్టినే వృథా అవుతోందికాబట్టి అది మానుకోవలసిందని కోరినా, వారధి కావాలని పట్టుబట్టారు. ఈ మేమోరాండాన్ని ఆ సమావేశంలో పార్లమెన్టు ఇంజనీర్లు తయారుచేశారు.

సమ్మకమైన వార్షిక సరాసరి ప్రవాహం

ఉన్నదని ఎక్కువ సంఖ్యలు వినియోగులు తర్వాత వచ్చిన బెంగాల్. ఉత్తరప్రదేశ్ పిల్లలలోని వారు వస్తారు. ఉద్యోగాన్వేషకులు కొని ఎట్టిపద్దులతో పైన్సు వలదద్దులు నాట్లవంతు వుంటారు. వచ్చిన బెంగాల్ వుదాసు. కేరళ దీపకులలో వారి సంఖ్య అధికం.

పైన్సు ఎట్టిపద్దులలో ఉద్యోగాలను అన్వేషించేవారి సంఖ్య ఢిల్లీ. ఉత్తరప్రదేశ్‌లలో అత్యధికం. మహారాష్ట్ర, కేరళ దీపకులలో ఇంజనీరింగ్ పట్టదారులు గణ దీయమైన సంఖ్యలో నిరుద్యోగులుగావున్నారు.

13,000 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా వున్నారు. వారిలో ఆర్ట్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్లు మూడింట రెండు వంతు.

ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీలు జరిపిన సర్వేలనుబట్టి, బాగా విద్యావంతులు కలవారు తక్కువ అర్హతగలవారికి పోటీగానున్నఉద్యోగాలలో చేరుతున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రులు పరిపోయి ఉద్యోగాలలో ప్రవేశ్టు గ్రాడ్యుయేట్లు చేరుతున్నారు. మెట్రిక్కు లేట్లు అంతకన్నా గ్రాడ్యుయేట్లు పరిపోయి ఉద్యోగాలలో ప్రవేశ్టు గ్రాడ్యుయేట్లు చేరుతున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం.

ఒక ప్రక్కన అనేక సంస్థల్లో కార్మికుల కొరత వుంటుంటే నిరుద్యోగులలో చిన్న ఉద్యోగం చిన్నదైనా వుంది. ఉద్యోగాన్వేషణ చేస్తున్న విద్యావంతులలో ప్రత్యేక శిక్షణ లేనందువల్ల ఇవ్వుమ్యంలేనివి. అందువల్ల వారికి నిరుద్యోగం సమస్యగా వుందంటోంది చెప్పవలసింది.

పి. బెంగాల్ కాంగ్రెస్ రద్దుకు సమ్మతి

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునిచే

కలకత్తా, అక్టోబరు 4

ప్రస్తుతం ఉన్న పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీని రద్దుచేసి దానిస్థానంలో అడ్హాక్ కమిటీ నియమించాలనే ఉద్దేశంతో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాను బెనర్జీ సంతకం చేసి ఢిల్లీలో తిరిగి పంపారు.

ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికై విదేశీయుల ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 4

పరదీప్, కాండ్లా, బుటికోరిన్‌లలో మూడు ఎరువుల ఫ్యాక్టరీలను నిర్మించేందుకు భారత ప్రభుత్వానికి ఒక విదేశీ నిపుణుల సంఘం పథకాలను సమర్పించినట్లు తెలియవచ్చింది.

ఈ విదేశీ నిపుణుల సంఘంలో బ్రిటిష్-ఇండియా డెవలప్‌మెంటు లిమిటెడ్‌కు చెందినవారు, పశ్చిమ జర్మనీకి, అలాగే హాలెండ్ కంపెనీలకు చెందిన వారు ఉన్నట్లు తెలియవచ్చింది.

బ్రిటిష్-ఇండియా డెవలప్‌మెంటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ థామస్ ఎస్టేనేడక్కడ విలేకరుగోష్ఠిలో ఎరువులఫ్యాక్టరీల నిర్మాణానికి సంబంధించి చర్చలు ప్రభుత్వానికి సమర్పించారు. ఈవిషయమై అధికారులతో చర్చలు జరిపామని, ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు అనుమతికై వేచి చూస్తున్నామని అన్నారు.

కాండ్లాలో ఎరువుల ఫ్యాక్టరీని సహకార రంగంలో నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించినన్ను దృష్ట్యా, తమ ప్రతిపాదనలు వరదీప్, బుటికోరిన్‌లకుమాత్రమే పరిమితమైపోయాయని అన్నారు.

వరదీప్, బుటికోరిన్ ఎరువుల ఫ్యాక్టరీలలో వినిపి రకాలను చూడగ ఎరువులు ఏటా 11 లక్షల టన్నుల ఉత్పత్తి సాధనకు తమ అంతరాగా ఆయన తెలియ చేశారు.

ఈ రెండు ఎరువుల ఫ్యాక్టరీలకు పెట్టుబడి సుమారు 60 కోట్ల 00 లక్షల అంటుందని ఈ ఎరువుల ఫ్యాక్టరీకోసం 23 కోట్ల 50 లక్షల యూరోపియన్ విలువగల సామాగ్రి దిగుమతి చేసుకోవలసి వుంటుందని ఆయన చెప్పారు.

దేశంలో కోటిమంది నిరుద్యోగులు

ఢిల్లీ, అక్టోబరు 5

దేశంలో ప్రస్తుతంవున్న కోటిమంది నిరుద్యోగులలో పది శాతం మంది మెట్రిక్కులేట్ల లాగాయతు పోస్టు గ్రాడ్యుయేట్లవరకు ఉన్నట్లు యు.యస్.ఐ. వార్తాసంస్థ తెలియజేస్తోంది.

దేశంలో ఉన్న ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల నుండి సేకరించిన లెక్కల ప్రకారం 6,19,460 మంది మెట్రిక్కులేట్లు. అండర్ గ్రాడ్యుయేట్లు 2,00,000మంది యిక్కువగానూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నట్లు అంతనాలు తెలియజేస్తున్నాయి.

మగిలిన వారిలో గ్రాడ్యుయేట్లు 80,870 మంది: 12,711 మంది ఉన్నత అర్హతలుకలవారు ఉద్యోగాలనంపాదించుకో లేకపోయారు.

పట్టభద్రులైన నిరుద్యోగులలో ఉద్యోగంకోసం ప్రయత్నిస్తున్న మెట్రిక్కులేట్లలో అత్యధికసంఖ్యగలవారు బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, మధ్య ప్రదేశ్, మద్రాసులకు చెందినవారే నిరుద్యోగుల సరిహద్దులలో వుంది.

మొత్తం ఉద్యోగులకోసం ప్రయత్నిస్తున్న నిరుద్యోగులలో మెట్రిక్కులేట్లు, అంతకన్నా గ్రాడ్యుయేటులన్నవి అన్నిరాష్ట్రాలలో పోలిస్తే కేరళలో అధికం. తీరావలోఉన్నవి. సరిలో అత్యధిక సంఖ్యాటులు కేంద్ర రాజధాని నగరంలోనే వున్నాయి.

వారిలో అత్యధిక సంఖ్యాటులు ఉద్యోగులపరిధికి ప్రధాన కారణం వారు వారి కలల ఉండే. కనీసాలు మరికి పట్టణాలు చేరడమే వీరి. వారికి ప్రత్యేక నైపుణ్యంలేక పోవడంకూడా ప్రధాన కారణమనే అభిప్రాయపడుతోంది. అరేక ప్రమేయాల్లో ఉన్నవారు అదనపు అర్హతలు లభించలేదు. అదేవిధంగా ఉద్యోగాలున్న అయిష్టత ప్రదర్శించడంకూడా వారిలో నిరుద్యోగానికి ప్రధాన కారణంగా దర్శనమవుతోంది.

అంతేకాక వారు తామున్నచోట ప్రదేశాల్లోనే గమనాన్ని ఉద్యోగాలకు ప్రాధాన్యం యివ్వడం మరో ప్రధాన కారణం.

ఉద్యోగాన్వేషణలో ఉన్నవారిలో అర్హులైన పట్టభద్రులసంఖ్య కొరతంవుంది. వారికోసం పట్టభద్రులు సంగమించి వుంటారు. వారిలో పీహెచ్ డి ఉన్నవారు అత్యధిక సంఖ్యాటులు నిరుద్యోగులు తర్వాత వచ్చిన బెంగాల్. ఉత్తరప్రదేశ్ ప్రదేశాలలోని వారు వస్తారు. ఉద్యోగాన్వేషకులు కొని ఎట్టిపద్దులతో పైన్సు వలదద్దులు నాట్లవంతు వుంటారు. వచ్చిన బెంగాల్ వుదాసు. కేరళ దీపకులలో వారి సంఖ్య అధికం.

పైన్సు ఎట్టిపద్దులలో ఉద్యోగాలను అన్వేషించేవారి సంఖ్య ఢిల్లీ. ఉత్తరప్రదేశ్‌లలో అత్యధికం. మహారాష్ట్ర, కేరళ దీపకులలో ఇంజనీరింగ్ పట్టదారులు గణ దీయమైన సంఖ్యలో నిరుద్యోగులుగావున్నారు.

13,000 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా వున్నారు. వారిలో ఆర్ట్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్లు మూడింట రెండు వంతు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలు జరిపిన సర్వేలనుబట్టి, బాగా విద్యావంతులు కలవారు తక్కువ అర్హతగలవారికి పోటీగానున్నఉద్యోగాలలో చేరుతున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రులు పరిపోయి ఉద్యోగాలలో ప్రవేశ్టు గ్రాడ్యుయేట్లు చేరుతున్నారు. మెట్రిక్కులేట్లు అంతకన్నా గ్రాడ్యుయేట్లు పరిపోయి ఉద్యోగాలలో ప్రవేశ్టు గ్రాడ్యుయేట్లు చేరుతున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం.

ఒక ప్రక్కన అనేక సంస్థల్లో కార్మికుల కొరత వుంటుంటే విద్యావంతులలో చిన్న ఉద్యోగం చిన్నదైనా వుంది. ఉద్యోగాన్వేషణ చేస్తున్న విద్యావంతులలో ప్రత్యేక శిక్షణ లేనందువల్ల ఇవ్వుమ్యంలేనివి. అందువల్ల వారికి నిరుద్యోగం సమస్యగా వుందంటోంది చెప్పవలసింది.

హెచ్. యు. టి. సిత్తత్తుల నిలవ

ఆర్థికమాంద్యం ఫలితం

బెంగుళూరు అక్టోబర్ 4

పరిశ్రమలరోపర్పడిమాంద్యతవల్ల, పనుత్పత్తి మామూలాన్న నడుస్తున్న యంత్రసరంజామా పాక్టరీ తీవ్రంగా దెబ్బతిన్నది. మూడుకోట్ల రూపాయలు విలువచేసే యంత్రపరికరాలు అమ్మకం కాకుండా అలా పడివున్నాయి.

ఈ పరిస్థితిని చక్కబెట్టడానికి ప్రభుత్వం పనిచేస్తున్నదో అని కేంద్ర పరిశ్రమల డిప్యూటీ మంత్రి శ్రీ దామోదరాచారిసింగ్ నేడిక్కడ అన్నారు.

హెచ్. యం. టి. యంత్ర పనిముట్లకు సంబంధించి ఆర్థిక మాంద్య సమస్యపై ఒక బులెటిన్ ప్రతిని తీసుకోవడానికి సంబంధించి ఢిల్లీ. ఎనుమతి, దిగుమతిపై కేంద్ర మంత్రిత్వశాఖ ఉపసంఘం అమోదించిన విషయాలు వివరించారు.

చిన్నకాస్టు

దేశంలో అభివృద్ధిలోకి చిన్న కాస్టు పారిశ్రామిక ఆర్థికమాంద్యం తగ్గగలదని ఆయన అన్నారు.

అయితే చిన్నకాస్టు ప్రమాణీకరణంలో ఇప్పటికేయారా లేక ప్రభుత్వం రంగంలో ఉత్పత్తి చేయాలా విస్తరించాలని అన్నారు. ఎలాగైనా హిందూస్థాన్ యంత్ర పనిముట్టు అవసరమని అన్నారు.

శ్రీ జి. యల్ నందా ఎత్తిపొడవను వచ్చిన బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ రాజ ఖండేకర్ రాజీనామా.

